బొబ్బ పోసుకుని వస్తానేం?" అంటూ పాపని ఎత్తుకుదింపి లోపలికి వెళ్ళాడు.

అతను స్నానంచేసి, భోంచేసి వచ్చే వేళకు పాప నిద్రపోయింది. వాళ్ళ మామ్మదగ్గిర. సీత ఇల్లు సవరించుకుని వచ్చింది.

ఈలోగా అతను గోడకు చేరబడి ఇంటికి తెచ్చిన ప్రూపు చదువుతూ ఉంటే ఇంపోజ్ చేసిన ఫారాలకు పిన్నులు దిగాడుతున్నట్టు వీపుమీద చీమలు పుటుకూ పుటుకూ కుట్టడం మొదలెట్టాయి. వెనక్కి తిరిగిచూస్తే పెద్ద బారు కనిపించింది. గాలీలో లైను లాగ! 'ఈ లైనుకు మొదలెక్కడా?' అని పరిశోధన చేస్తే కిటికీలో మూల కనిపించింది పాపదాచుకున్నకారప్పూస పొట్లం, చీమలు దులిపేద్దామని పొట్లం తీశారు. దీపం దగ్గిర పెట్టి పొట్లం విప్పాడు అందులో అతనికి కనిపించింది కారప్పూస కాదు-తను రాసిన ప్రూవ్ శాస్త్రంలో వాక్యాలు-ప్రూఫ్ విరహామూ ఎట్ సెట్రా!

"సీతా!" అంటూ పిలిచాడతను.

"ఊఁ!" అందామె.

"ఈ కాయిత మిక్కడి కెలా వచ్చింది?"

సీత కిలకిలా నవ్వింది, "బలేవారే! చూస్తూ నన్నడుగుతారే. పాపాయి కరప్పూస పొట్లం కడుసిందీ!"

"ఔను, ఈ కాయితాన్ని కారప్పూస పొట్లంగా కట్టింది ఎవరంటున్నాను?"

"బాగుంది! వీదిలో కారప్పూస అమ్మే వాడే కట్టాడు!"

"ఇది వాడిదగ్గిరికెలా వెళ్ళింది?"

"నాకేం తెలుసు? మీ అమ్మాయికీ మీ అమ్మగారికీ తెలియాలి! ప్రూఫ్‌ల పిచ్చి వదిలి కారప్పూస పిచ్చి పట్టింది దానికి కొనిపెడదామంటే నాదగ్గిర డబ్బు ల్లేవు! సాయంత్రం నాన్నగారొచ్చు కొంటానే తల్లీ! అంటే ఊరుకోలేదు. ఇల్లు పీకి పందిరేసింది, అప్పుడు మీ అమ్మగారు, గూట్లో పనికిరావి కాయితా లుంటే పట్టికెళ్ళి బండివాడికిచ్చేసి పాపకింత కారప్పూస కట్టించి పెట్టారు. ఏమయిందిప్పుడు?" అని అడిగింది సీత

కార్త వీర్యుడు అప్పటికి నేలమీద కాలు మోపాడు.

"అబ్బే! ఏంకాలేదు సీతా! ఆ కాయితాలు వెళ్ళవలసిన చోటికే వెళ్ళాయి!" అంటూ తేలికగా నవ్వేసి, పాప కారప్పూస ఒక డబ్బాలో పోసి దాచి, ఆ కాయితం ఉండచుట్టి కిటికీలోంచి విసిరేసి. దీపం తగ్గించాడు

"ఏం? పాపం అప్పుడే తగ్గించారు! ప్రూఫులు దిద్దుకోడానికి వెలుతురు చాల దేమో?" అంది సీత గొంతులోని వెటకారం.

"ఏం? ఈ పైపుకి ఈ వెలుతురు చాల దంటావా?" అంటూ సున్నితంగా చిటిక వేశాడు సున్నితమైనచోట.

అప్పుడు సీత కళ్ళలో వెలిగిన వెలుగు, దీపాన్ని మరింత చిన్న బుచ్చింది!

———



E.R.KUMAR

# కడలి - కెరటం * కాళిపు వీరభద్రుడు

"క్రిష్ణా, యిది నాటకం కాదు. నిజ జీవితం. రెండు మూడ్రోజు ల్నుంచి చూస్తున్నాను. ఆ సితారువాడి వ్యవహారం నాకేఁవీ నచ్చలేదు."

"ఎందుకండీ అంత భయం. నా జాగ్రత్తలో నేను లేనటండీ?" క్రిష్ణవేణి తన భర్త వేణుతో అంది.

"ఉన్నావున్నావ్. తీరా ఆ పరిస్థితే వస్తే మీ ఆడవాళ్ళేం చెయ్యగలరు!" నీరసంతో ఉన్నా కొంచెం ఆవేశంగానే అన్నాడు వేణు

"అబ్బా, మీరు కొంచెం విశ్రాంతి తీసుకొందురూ. ఎంత ఆయాసపడు తున్నారో చూసేరా. మీ ఆరోగ్యం కొంచెం కుదుటపడితే మనమిక్కడ్నుంచి మరే ఊరన్నా పోదాం."

"అంతవరకూ వీడ్నిలా......"

"మీ పుణ్యముంటుంది బాబూ, మాట్లాడకుండా కాస్త విశ్రాంతి తీసుకోండి. వాడి సంగతి నేను చూసుకొంటాను."

"ఏఁవిటి చూసుకొంటావో ... " ఆయాసంతో వేణు అటువేపు తిరిగి పడుకున్నాడు-మరి మాట్లాడేశక్తి లేక

కొంచెం చలిగాఉంటే అతని వంటినిండా దుప్పటి కప్పింది. కారుతూన్న కన్నీటిని మధ్యమధ్య పైటచెంగుతో తుడుచుకుంటూ క్రిష్ణవేణి వేణుపాదాలు పట్ట సాగింది.

తాముండే ఆనాటక కంపెనీ దివాలా తియ్యడమే తమ యీ దుస్థితికి కారణ మయ్యిందని క్రిష్ణవేణి అనుకొంటూ ఉంటుంది.

అంతవరకూ ఆ నాటకకంపెనీలో కేవలం ఏక్టర్లగానే ఉండే క్రిష్ణవేణీ వేణులు నాలుగేండ్ల క్రిందటి నుంచి మాత్రమే భార్యాభర్తలుగా రూపొందేరు అగ్నిదేవుని సాక్షిగా పవిత్రమగు మంగళసూత్ర ధారణతో వారిరువురికీ పెద్దల సమక్షంలో వివాహం జరక్కపోయినా ఒకరికోసం యింకొకరు ఏత్యాగం చెయ్యడానికైనా వెనుదియ్యని ప్రేమానురాగాల పాశాలతో బంధితులై ఎంతో అన్యోన్యంగా జీవితాన్ని వెళ్ళబుచ్చుకొచ్చేరు.


ఏమూహూర్తాన అవూరు వచ్చేరో గాని ఆనాటి కానాటక కంపెనీ దివాలా తీసింది. చివరికా కంపెనీ ప్రొప్రయిటరు కొంత ఖర్చీచరు అదీ అమ్మకోకుండా మాత్రం అక్కడ్నుంచి కదల్లేక పోయేడు. దాంతో యాక్టర్లందరూ చెట్టోప్పిట్టై ఎవరిదారి వాళ్ళు చూసుకొన్నారు. వంట్లో కొంచెం నలతగా ఉంటే వేణుమాత్రం అవూరినుంచి మరి కదల్లేక పోయేడు.

ఏ ఊళ్ళోనన్నా నాటకాలాడితే నాటకం హాలుప్రక్కనే చిన్న టెంట్లు వేసుకొని యాక్టర్లు ఉండేవారు. దివాలా తీసి కంపెనీ ఎత్తేయమేడంతో వీళ్ళిద్దరూ ఆ వూరికి చివర్న బడిశాలకి దగ్గర్లో ఉండే మునసబునాయుడుగారి కల్లం శాలలో బట్టలూ అవీ ఉండే ఓ రెండు చిన్న పెట్టెలతోను, వంటపాత్రలతోను ప్రవేశించేరు. వరిచేలు కోతల సమయంలో చేలకుప్పలు ఆ పాతశాలకి ఎదురుగావేసి నాయుడుగారి రైతులు ఆశాలలో రాత్రుళ్ళు కాపలా ఉంటారు. ఇప్పుడాశాల ఖాళీగా ఉంటే వేణు అందులో తమ బస ఏర్పాటు చేసుకున్నాడు.

అప్పటికి వాళ్ళదగ్గరున్న ఆస్తి మూడుపదులకంటే ఎక్కువ లేదు. అంచేత యిల్లు అద్దెకి తీసుకొని ఉండగలిగే తాహతు తమకి లేదని యిల్లు అద్దెకి తీసుకోడం మానేశారు వాళ్ళు.

తగ్గుతుందనుకొన్న వేణు జ్వరం రెండురోజు లయేటప్పటికల్లా ఎక్కువై పోయింది. ఆ ఊరులో ఓ చిన్న లోకల్ డిస్పెన్సరీ ఉంటే మెల్లిగా వేణు నక్కడికి నడిపించుకు వెళ్ళి తమ పరిస్థితి నంతా డాక్టరుగారితో విన్నవించుకొంది క్రిష్ణవేణి. డాక్టర్‌గారు వేణుకో యింజక్షనిచ్చేరు. మందూ, పొట్లాలూ కంపౌండరిస్తాడని చెప్పి చీటీ యిచ్చేరు. "పేషెంట్ నింతదూరం నడిపించుకొని మీరు రానక్కర్లేదమ్మా. నేను రేపు మీ బసకి వచ్చి చూస్తాను." అని డాక్టరుగారు వాళ్ళ బస ఎక్కడున్నదీ అడిగి తెలుసుకున్నాడు.






ఆ మరునాడు డాక్టర్‌గారు వేణు ఉండే బసకి వెళ్లేరు. ఆ కల్లంశాల ఊరికో రెండు ఫర్లాంగుల దూరంలో ఉంది. అందులో రెండు పెద్ద పెద్ద గడ్డి కుప్పలు కూడా ఉన్నాయి. రెండు గడ్డి వాములూ ఆ శాలని మూడు గదులుగా విభజించేయి. వాటిలోనే జోస్యాలు చెబుతామంటూ సితారు పట్టుకు ఊరూరా తిరిగే కొండన్నలు, బాలనాగమ్మపాటలు పాడే మెట్టుజంగాలు వారం పదేసి రోజులు బసలుంటూ కాలక్షేపం చేస్తారు. ఊరికి ఎదురుగా బడివైపు ఉండే గదిలో ఓ సితారు కొండన్న ఉంటున్నాడు. అతను కొండన్నలాగ వేషం వేస్తాడు. అంతేగాని నిజంగా కొండన్నకాడు. నవనాగరికుడే. పొట్టకూటి కదో విద్య. అవతలి ప్రక్క ఉండే చివరి గదిలో వేణు ఉంటున్నాడు.

డాక్టరుగారు వేణుని పరీక్షించేరు. జ్వరం తీవ్రంగా ఉంది. క్రిష్ణవేణి ఆ ప్రక్కనే దిగులుగా నిలబడింది. "మరేం ఫరవాలేదమ్మా. కాని కొంచెం ఖరీదైన యింజక్షన్లు వాడాలి. మందులు మాత్రమే మా ఆస్పత్రి యివ్వగలదు. కాని యింజక్షన్లు, మాత్రలు మీరే కొనుక్కోవాలి." డాక్టరుగారు వేణు కింజక్షనిచ్చేరు. కొనవలసిన వాటికి చీటీరాసి యిచ్చేరు.

"అవేవో మీరే చూడండి బాబూ" అంటూ క్రిష్ణవేణి తన దగ్గరున్న

తాముండే ఆనాటక కంపెనీ దివాలా తియ్యడమే తమ యీ దుస్థితికి కారణ మయ్యిందని క్రిష్ణవేణి అనుకొంటూ ఉంటుంది.

అంతవరకూ ఆ నాటకకంపెనీలో కేవలం ఏక్టర్లగానే ఉండే క్రిష్ణవేణీ వేణులు నాలుగేండ్ల క్రిందటి నుంచి మాత్రమే భార్యాభర్తలుగా రూపొందేరు అగ్నిదేవుని సాక్షిగా పవిత్రమగు మంగళసూత్ర ధారణతో వారిరువురికీ పెద్దల సమక్షంలో వివాహం జరక్కపోయినా ఒకరికోసం యింకొకరు ఏత్యాగం చెయ్యడానికైనా వెనుదియ్యని ప్రేమానురాగాల పాశాలతో బంధితులై ఎంతో అన్యోన్యంగా జీవితాన్ని వెళ్ళబుచ్చుకొచ్చేరు.

ఏముహూర్తాన అవూరు వచ్చేరో గాని ఆనాటి కానాటక కంపెనీ దివాలా తీసింది చివరికా కంపెనీ ప్రొప్రయిటరు కొంత ఫర్నీచరు అదీ అమ్మకోకుండా మాత్రం అక్కడ్నుంచి కదల్లేక పోయేడు. దాంతో యాక్టర్లందరూ చెట్టోప్పిట్టై ఎవరిదారి వాళ్ళు చూసుకొన్నారు. వంట్లో కొంచెం నలతగా ఉంటే వేణుమాత్రం అవూరినుంచి మరి కదల్లేక పోయేడు.


ఏ ఊళ్ళోనన్నా నాటకాలాడితే నాటకం హాలుప్రక్కనే చిన్న టెంట్లు వేసుకొని యాక్టర్లు ఉండేవారు. దివాలా తీసి కంపెనీ ఎత్తేయమేడంతో వీళ్ళిద్దరూ ఆ వూరికి చివర్న బడిశాలకి దగ్గర్లో ఉండే మునసబునాయుడుగారి కల్లం శాలలో బట్టలూ అవీ ఉండే ఓ రెండు చిన్న పెట్టెలతోను, వంటపాత్రలతోను ప్రవేశించేరు. వరిచేలు కోతల సమయంలో చేలకుప్పలు ఆ పాతశాలకి ఎదురుగావేసి నాయుడుగారి రైతులు ఆ శాలలో రాత్రుళ్ళు కాపలా ఉంటారు. ఇప్పుడాశాల ఖాళీగా ఉంటే వేణు అందులో తమ బస ఏర్పాటు చేసుకున్నాడు.

అప్పటికి వాళ్ళదగ్గరున్న ఆస్తి మూడుపదులకంటే ఎక్కువ లేదు. అంచేత యిల్లు అద్దెకి తీసుకొని ఉండగలిగే తాహతు తమకి లేదని యిల్లు అద్దెకి తీసుకోడం మానేశారు వాళ్ళు.

తగ్గుతుందనుకొన్న వేణు జ్వరం రెండురోజు లయేటప్పటికల్లా ఎక్కువై పోయింది. ఆ ఊరులో ఓ చిన్న లోకల్ డిస్పెన్సరీ ఉంటే మెల్లిగా వేణు నక్కడికి నడిపించుకు వెళ్ళి తమ పరిస్థితి నంతా డాక్టరుగారితో విన్నవించుకొంది క్రిష్ణవేణి. డాక్టర్‌గారు వేణుకో యింజక్షనిచ్చేరు. మందూ, పొట్లాలూ కంపౌండరిస్తాడని చెప్పి చీటీ యిచ్చేరు. "పేషెంట్ నింతదూరం నడిపించుకొని మీరు రానక్కర్లేదమ్మా. నేను రేపు మీ బసకి వచ్చి చూస్తాను." అని డాక్టరుగారు వాళ్ళ బస ఎక్కడున్నదీ అడిగి తెలుసుకున్నాడు.








ఆ మరునాడు డాక్టర్‌గారు వేణు ఉండే బసకి వెళ్ళేరు. ఆ కల్లంశాల ఊరికో రెండు ఫర్లాంగుల దూరంలో ఉంది. అందులో రెండు పెద్ద పెద్ద గడ్డికుప్పలు కూడా ఉన్నాయి. రెండు గడ్డివాములూ ఆ శాలని మూడు గదులుగా విభజించేయి. వాటిలోనే జోస్యాలు చెబుతామంటూ సితారు పట్టుకు ఊరూరా తిరిగే కొండన్నలు, బాలనాగమ్మపాటలు పాడే మెట్టుజంగాలు వారం పదేసి రోజులు బసలుంటూ కాలక్షేపం చేస్తారు. ఊరికి ఎదురుగా బడివైపు ఉండే గదిలో ఓ సితారు కొండన్న ఉంటున్నాడు. అతను కొండన్నలాగ వేషం వేస్తాడు. అంతేగాని నిజంగా కొండన్నకాడు. నవనాగరికుడే. పొట్టకూటి కదో విద్య. అవతలి ప్రక్క ఉండే చివరి గదిలో వేణు ఉంటున్నాడు.

డాక్టరుగారు వేణుని పరీక్షించేరు. జ్వరం తీవ్రంగా ఉంది. క్రిష్ణవేణి ఆ ప్రక్కనే దిగులుగా నిలబడింది. "మరేం ఫరవాలేదమ్మా. కాని కొంచెం ఖరీదైన యింజక్షన్లు వాడాలి. మందులు మాత్రమే మా ఆస్పత్రి యివ్వగలదు. కాని యింజక్షన్లు, మాత్రలు మీరే కొనుక్కోవాలి." డాక్టరుగారు వేణు కింజక్షనిచ్చేరు. కొనవలసిన వాటికి చీటీరాసి యిచ్చేరు.

"అవేవో మీరే చూడండి బాబూ" అంటూ క్రిష్ణవేణి తన దగ్గరున్న

ముప్ఫయి రూపాయిల్లోంచి యిరవైతీసి డాక్టర్ కిచ్చింది.

డాక్టర్‌గారు యింజక్షనిస్తున్నారు. క్రిష్ణవేణి రోజూ ఆస్పత్రికి వెళ్ళి మందూ, పొట్లాలూ తెస్తూ ఉంది. ఈ కార్యక్రమంలో పదిరోజుల వరకూ ఏ మార్పూ లేదు. "మరేం ఫర్వాలేదు, జ్వరం తగ్గిపోతుందనే డాక్టర్ చెబుతున్నారు. ఆ మాటనే గొప్ప వరంగా భావించిన క్రిష్ణవేణి కొంచెం ధైర్యంగా ఉండగలుగుతూంది.

క్రిష్ణవేణి దగ్గరున్న పది రూపాయిలూ బార్లీ గ్లూకోజ్‌లకీ దిన వెచ్చానికి ఖర్చయిపోయేయి. ఆమె కిప్పుడేమీ పాలు పోలేదు. ఆ రోజు నుంచే పస్తు ఉండడం కూడా మొదలయింది.

అవతలి ప్రక్క గదిలో ఉంటూన్న సితారువాడు పగలల్లా ఊర్లోనో లేక పోతే ఆ ఊరికి దగ్గర్లో ఉండే పల్లెల్లోనో తిరిగి సాయంకాలానికల్లా బసకి వచ్చేస్తూ ఉంటాడు. ఇంత అన్నమూ కూరా వండుకొని తిన్న తర్వాత, పాపం జ్వరంతో ఉన్నాడుగదా అని వేణుని చూడ్డానికి రోజూ వస్తూఉంటాడు.

ఆవాళ కూడా సితారువాడు వేణు దగ్గరికొచ్చేడు. జ్వర మెలాగుందని అడిగేడు. మరోవారంరోజులిగ్గాని తగ్గదని డాక్టరన్నట్టు క్రిష్ణవేణి చెప్పింది. వేణు దగ్గరే కూర్చొని క్రిష్ణవేణి కన్నీరు కారుస్తుంది. వంటచేసి క్రిష్ణవేణి యిన్ని మెతుకులు తిన్నట్టుగాగాని, అసలు వంట చేసినట్టుగాగాని అక్కడ చిహ్నాలేవీ కనిపించలేదు. సితారువాడు ఓ సోలెడు బియ్యమిచ్చి అతి బలవంతంమీద క్రిష్ణవేణిచేత వంట చేయించేడు. 'భగవంతుడల్లే మనల్ని కాపాడే దితను. అతని మాట త్రోసిపుచ్చి అతన్ని నొప్పించకు' అని వేణు కూడా క్రిష్ణవేణిని ఒప్పించేడు.

క్రిష్ణవేణి అన్నం వండేటప్పటికల్లా వేణు నిద్రపోయేడు. కూర ఏమీలేదు. పళ్ళెంలో యింత అన్నం వంపుకొని అందులో యిన్ని మంచినీళ్ళు పోసుకొని తినడాని కుద్యుక్తురాలయింది. 'ఇప్పుడే వస్తాను, అప్పుడే తినకు.' అంటూ సితారువాడు అప్పటికప్పుడు ఊర్లోకి వెళ్ళి ఓ అప్పడం తెచ్చేడు. పొయ్యిలో నిప్పులమీద కాల్చి క్రిష్ణవేణి కిచ్చేడు. క్రిష్ణవేణి ఎంతో యిబ్బందిగా ఆ అప్పడం తీసుకొని అన్నం తినసాగింది.


"చూడూ నీ పేరేమిటో, నేనో మాట చెబుతాను..."

"క్రిష్ణవేణి కొండన్నా, జోస్యంగాని చెబుతావేంటి? అయినా జోస్యం చెప్పడానికి పేరు కూడా తెలుసుకోవాలా!"_ క్రిష్ణవేణి మాటల్లో విషాదమున్నా చిలిపితనం కూడా ధ్వనించింది.

"జోస్యాలంటావా, మావేం








జోస్యాలు లెద్దూ. పొట్టకూటికి కోటి విద్యలు."

"ఏదో చెబుతానన్నావు?"

"అదే, మరేం లేదూ... నువ్వేమీ అనుకోనంటే"...

"చెప్పు కొండన్నా."

"నేనింకిక్కడో పది పన్నెండు రోజులుంటాను. ఏదో నేనింత తెస్తాను. వంటచేసి నా కింతపెట్టి నువ్వింత తిను. మీ పరిస్థితి చూస్తుంటే నాకే ఎంతో యిదిగా ఉంది. తిండిమానేసి అతనితో బాటు నువ్వు చిక్కిపోతున్నావు. నేను నీకు ఉత్త పుణ్యానికే బియ్యం అవీ యిస్తున్నాననుకోకు. వంట చెయ్యడం మీ ఆడవాళ్ళ సొత్తు. ఆ పని మగవాడినైన నాకు కష్టం గదా. ఆ కష్టం నాక్కు లేకుండా నువ్వు వంట చేసినట్టూ అవుతుంది. అందులోనే ఓ చేరెడు బియ్యం ఎక్కువ వేస్తే నీకూ సరిపోతుంది. నా కష్టానికి నువ్వు, మీ కష్టానికి నేను, సాయం మాత్రమే. నీ కిష్టమైతే రేపటి నుంచి అలాచేస్తే మంచిదని నా ఉద్దేశం."

తమకీ సహాయం చేస్తున్నాడంటే సితారువాడి ఉద్దేశమేమై ఉంటుందో ఊహించలేనంతటి అమాయిక కాదు క్రిష్ణవేణి అయినా అంతకిమించి ఆమెకి మరోదారి కనిపించలేదు దీనివల్ల ఏం ప్రమాదమొస్తుందో అని లోలోపల తనకి బెంగగానే ఉంది. అన్నిటికీ ఆ భగవంతుడిమీదే భారం వేసి క్రిష్ణవేణి మౌనం వహించింది.

వేణుకయ్యే ఖర్చుకూడా సితారువాడే యిస్తున్నాడు. రోజూ వచ్చి వేణు గురించి తెలుసుకుంటున్నాడు. వచ్చినప్పుడల్లా ఏవో హాస్యోక్తులాడ్డం, నవ్వడం అలా అలా సరసోక్తుల్లోకి దించడం కూడా చేస్తున్నాడు మాట్లాడకపోతే బాగుండదు కదా అనే ఉద్దేశంతో క్రిష్ణవేణి కి ధోరణి నచ్చకపోయినా ఎంతో యిబ్బందిగా ఏవో సమాధానాలు చెబుతుండేది. తనూ మధ్యమధ్య తెచ్చుకొన్న నవ్వుని ప్రదర్శించేది.

ఆరురోజు లయేటప్పటికల్లా వేణు జ్వరం తగ్గుముఖం పట్టింది. చారూ అన్నం పెట్టమని డాక్టర్ చెప్పేరు.

రాత్రి పదవుతుంది. వేణు నిద్రపోయేడు. అంతవరకూ అతని పాదాలు పడుతూన్న క్రిష్ణవేణి కూర్చునే కునికిపాట్లు పడసాగింది.

"ఎలాగుంది వేణుకి?" సితారువాడు వచ్చి అడిగేడు.

"రేపు స్నానం చేయించమని డాక్టరుగారు చెప్పేరు కొండన్నా. నీ దయవల్ల జబ్బుతోను, ఆకలితోను దరిద్రపు చావు చావవలసిన మేమిద్దరం బతికి బైటపడ్డాం. నీఋణం తీర్చుకోలేం." క్రిష్ణవేణి కృతజ్ఞతలు తెలియజేసింది. నిద్రపోవాలని చాప పరచుకొంది. సితారువాడు కూర్చొని ఉండగా తానెలా నిద్రపోగలదు. అందుకే క్రిష్ణవేణి నిద్రా ప్రయత్నాన్ని విరమించుకొంది.

"ఇందులో ఋణమేఁవిటుంది. రోజూ ఈమాటే అంటూ నాకెంతో బాకీ పడి ఉన్నట్టుగా మాట్లాడతావు. అయితే నువ్వన్నట్టు నా ఋణం తీర్చడం గురించి నువ్వేమన్నా ఆలోచించేవా?" ఎన్నాళ్ళనుంచో తన మనసులో ఉన్న కోరికను బైట పెట్టడానికి తగిన సమయం దొరికిందని సితారు వాడన్నాడు.

సితారువాడి ఉద్దేశం క్రిష్ణవేణి తెలుసుకుంది. వాడలా కోరగలిగాడంటే అందుకు కారణమైన తన కలుపుగోరుతనం మీద ఎంతగానో బాధపడింది కూడా. అయితే ఈ కలుపుగోరుతనం ఆమెకీనాడు కొత్తగా వచ్చింది మాత్రం కాదు. ఎన్నాళ్ళనుంచో నాటకాలలో తిరుగుతూన్న వ్యక్తి కాబట్టి మగవాళ్ళతో సైతం బిడియం లేకుండా తిరగ్గలగడం ఆమె కలవాటయిపోయింది. దాన్ని అలుసుగా తీసుకొని సితారువాడు యిలాంటి కోరికను పెంచుకున్నాడు. ఈనాడు బైట పెట్టేడు. దానికిప్పుడు క్రిష్ణవేణి ఏదో ఒక సమాధానం చెప్పాలి. కాని ఏమని చెబుతుంది. ఆమె గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. గట్టిగా రెండు దులిపేస్తే తనమీద పగబడతాడేమో. అప్పుడింకెలాంటి విషమ పరిస్థితులు ఉత్పన్నమౌతాయో. అయోమయంలో పడిపోయింది. మాట్లాడకుండా





యిలా ఊరుకొంటే యింకెలాంటి అర్థం తీసుకుంటాడో. ఎంతకి తెగిస్తాడో. అంచేత ఈ పరిస్థితి నుంచి తనను రక్షించమని భగవంతుడ్ని మనసులోనే ప్రార్థించుకొంది.

"నువ్వడిగిన దానికి ఓ ఆడదాన్నయిన నేనేం సమాధాన మివ్వగలను కొండన్నా." ఎంతో దీనంగా తనమీద కనికరం కలిగేలట్టుగా సితారు వాడితో క్రిష్ణవేణి అంది.

"ఇష్టమైతే మాటలే కాదు, పనులు కూడా చేసే ఆడవాళ్ళు లేరంటావా?" చిక్కిన అవకాశాన్ని జారవిడుచుకొనే అలవాటులేని సితారువాడన్నాడు.

"అందరిలాగే నన్నూ ఎందుకనుకుంటున్నావు?"

"సాధారణంగా నాటకాలవాళ్ళకి అలాంటి పట్టింపులుండవనుకొనే నా ఉద్దేశంలో నిజం లేదంటావా?"

"ఉండొచ్చునేమో"

"ఒప్పుకున్నావు గదా ... అయినా నీకిష్టం లేనప్పుడుబలవంతాలు, మోసాలు ఎందుకు క్రిష్ణవేణీ అల్లరిపడ్డం నా కిష్టం లేదు. అందుకే యిన్నాళ్ళూ యీ కోరికని మనసులోనే ఉంచుకొన్నాను. నీకిష్టమైతేనే..."

దాహం వెయ్యగా వేణు లేచి మంచి నీళ్ళడిగేడు. కూర్చొని త్రాగేడు. "ఇంకా నిద్రపోలేదా కొండన్నా, ఎంత రాత్రయిందో!"

"ఆఁ, నాటకాల గురించి మాట్లాడుకుంటూ ఇంతవరకూ ఉండిపోయేం. నిద్రపో వేణూ, వస్తాను." అంటూ సితారువాడు తన బసకి వెళ్ళిపోయేడు.

అప్పటికాగండం గడిచినందుకు క్రిష్ణవేణి మనసులోనే భగవంతుడికి మొక్కుకుంది.

అంత రాత్రివరకూ క్రిష్ణవేణి సితారువాడితో మాట్లాడ్డం వేణు మనస్సులో కలుక్కుమంది. ఎంత సరిపెట్టుకుందామని ప్రయత్నిస్తున్నా అతని మనస్సు ఏదో అనుమానంతో బాధపడుతూనే ఉంది. 'ఎంత సహాయం చేస్తే మటుకు వాడికిది అంత చనువివ్వడమా?'

అంతవరకూ క్రిష్ణవేణి ప్రవర్తన మీద తనకెంత నమ్మకమున్నా ఆ క్షణంలో మాత్రం ఆ నమ్మకమంతా ఏ నట్టేటిలోనో కలిసిపోయింది. అయితే ఏం చెయ్యడానికైనా ఏమనడానికైనా తానిప్పుడశక్తుడు అలాగని నిశ్చింతగానూ ఉండలేకపోతున్నాడు. ముళ్ళమీద కూర్చున్నట్టుగా బాధపడుతున్నాడు. అందుకే "యీ సితారువాడి వ్యవహారం నాకేఁవీ నచ్చలేదని" తన మనసులో ఉన్నది వెళ్ళగక్కుతూ క్రిష్ణవేణిని హెచ్చరించాడు వేణు. కాని బాగా నీరసంతో ఉన్నందువల్ల ఎంతో ఆయాసపడిపోయేడు.

"మీరు కొంచెం విశ్రాంతి తీసుకొందురూ. నా జాగ్రత్తలో నేనున్నాను."

అని వేణు నావేళ క్రిష్ణవేణి సముదాయించింది. శాంతిగా నిద్రపోవాలనుకున్నా వేణు మనస్సుమాత్రం ఏదో చెయ్యాలని ఆరాటపడసాగింది. వేణు పాదాలు కొంతసేపు పట్టి క్రిష్ణవేణి కూడా నిద్ర కుపక్రమించింది.

అక్కడ సితారువాడికి మాత్రం నిద్ర పట్టలేదు. క్రిష్ణవేణికి తనకూ జరిగిన సంభాషణను పునశ్చరణ చెయ్యసాగేడు. క్రిష్ణవేణి తన మనసులోగల ఉద్దేశాన్ని సితారువాడితో స్పష్టంగా చెప్పకపోయినా ఆమె పతివ్రత మాత్రం కాదని ఆమె ప్రవర్తనను బట్టి, మాటల ధోరణినిబట్టి సితారువాడు నిశ్చయించేడు. ఆమె శీలవతే అయితే తనని తీవ్రంగా నిరసించును, తిరస్కరించును. అందుకే వేణుతో ఉంటూన్నట్టుగానే క్రిష్ణవేణి యింకెవరితోనన్నా ఉండగలదని సితారువాడు ఉద్దేశించేడు. వేణే లేకపోతే... అవును, వేణు లేనినాడు క్రిష్ణవేణి తనతో ఉండడానికి అభ్యంతరం చెప్పదు. తనతో తప్పక ఉంటుంది. ఏం, తనేం ఆమెని పోషించలేడా? వేణు దగ్గరకంటె ఎంతో సుఖంగా తానామెను పెంచగలడు. అయితే...ఇప్పుడు తాను చెయ్యవలసిందేమిటి? వేణుని ఏదో చెయ్యాలి. తప్పదు. క్రిష్ణవేణిని ఎలాగైనా చేజిక్కించుకోవాలి. ఆమె కెవరైనా ఒకటే.

క్రిష్ణవేణి తనదైపోయినట్టూ, తానామెతో సుఖంగా ఉన్నట్టు తియ్యని తలపులతో సితారువాడు నిద్రపోయేడు. అంతేగాని శారీరకమైన వికారానికి లొంగిపోయి మోహాంధుడై యుక్తాయుక్త జ్ఞానం కోల్పోయిన సితారువాడు తాను చెయ్యబోయేది నీచాతి నీచమైన ఘోర కృత్యమనే నగ్న సత్యాన్ని తెలుసుకోలేకపోయేడు. అంచేత వేణుని తాను చంపడమే జరిగిననాడు క్రిష్ణవేణి తనను ఎంతగానో అసహ్యించుకొంటుందేమోనన్న ఆలోచన కూడా సితారువాడికి కలగలేదు.

వేణు కూడా సితారువాడికి తగిన బుద్ధిచెప్పాలనే ప్రయత్నంలో నే ఉన్నాడు. అయితే వేణు ఆ సంగతి క్రిష్ణవేణికి తెలియనివ్వలేదు. క్రిష్ణవేణికి గతంలో అంత మంచి చరిత్రలేదనే విషయం వేణుకి కూడా తెలిసిఉండడమే దీనికి కారణం.

క్రిష్ణవేణి గతచరిత్రని గూర్చి వేణు అంతగా పట్టించుకోలేదు. తన దగ్గర చక్కగా మెసిలితే చాలునన్నంతలోనే తృప్తిచెందే రకపు మనిషతను. అయితే ఈనాటి తన దుస్థితితో క్రిష్ణవేణి మనసు మళ్ళీ మొదటికే వచ్చి సితారువాడిమీద మోజు పడిందేమోనని వేణు అనుమానం అంచేత సితారువాడి విషయంలో తాను తీసుకున్న నిర్ణయం గురించి ఏమాత్రమైనా క్రిష్ణవేణి ముందు నోరుజారితే సితారువాడిమీద మోజుపడ్డ క్రిష్ణవేణి








వాడ్ని రక్షించడానికి పూనుకొని తన పథకాన్ని వాడికి చెప్పేస్తుందనే అనుమానంతో కించిత్తుకూడా క్రిష్ణవేణికి తెలియపర్చకుండా జాగ్రత్తపడ్డాడు వేణు

సితారువాడు రావడం, క్రిష్ణవేణికేవేవో ప్రలోభాలు చూపించడం రెండు మూడురోజులనుంచి జరుగుతూనే ఉంది. అయితే దీనితోపాటు నిద్రపోతున్నట్టుగా నటిస్తూ వాళ్ళ సంభాషణను వేణుకూడా వింటున్నట్టు మాత్రం వాళ్ళిద్దరికీ తెలియదు. వేణు పగగాని, సితారువాడి కుట్రగాని తెలియని క్రిష్ణవేణికి తననీ వేణునీ యీ విపత్కర పరిస్థితినుంచి బైట పడేటట్టు చెయ్యమని ఆ భగవంతుడ్ని ప్రార్థించడమొక్కటే తెలుసును.

రోజూకుమల్లే సితారువాడు అవాళ కూడా క్రిష్ణవేణి బసకి వెళ్లేడు. వేణు దొంగనిద్రలో మునిగిపోయేడు కొంతసేపు పిచ్చాపాటీ అయింతర్వాత "ఏంవిటాలోచించేవు క్రిష్ణవేణీ? పువ్వుల్లోపెట్టి నిన్ను చూసుకొంటాను. ఏ విషయంలోనూ నీకు లోటు రానివ్వను. నాతో వచ్చేసెయ్. ఎన్నాళ్ళిలాగ ఆకలిబావులు చస్తూ అతనితో ఉంటావు. బాగా ఆలోచించుకొని రేపు నాకు తియ్యటి కబురు చెప్పు." అంటూ వెళ్ళిపోయేడు.

"చెప్పడమే కాదురా నీచుడా, అమరలోకాన్నే చూపిస్తుంది." తనలో తనే

ఒక నిర్ణయానికి వచ్చిన వేణు పిడికిళ్ళు బిగించేడు.

ఏదో పీడకల వచ్చిందని అర్ధరాత్రప్పుడు మేల్కొన్న కృష్ణవేణి వేణుని లేపి ఏ ఊరన్నా పోదామని అంది.

"ఒక్క రెండ్రోజులాగు. ఆ సితారువాడి బెడదనుంచి ఎంతవేగం తప్పించుకొందామా అని నాకూ ఉంది. కాని యింకా నా నీరసం తగ్గలేదు. ఇప్పటికేదో తిరగ్గలుగుతున్నా ఒక ఊరు నడిచి వెళ్లాలంటే శక్తి చాలదేమో అనిపిస్తూంది...ఏమైనా రేపు రాత్రికి బయలుదేరుదాం. ఇంతవరకూ వాడి దయాధర్మం మీద బ్రతుకుతున్నాం. వెళ్ళిపోతూ యింక ఆ సితారువాడితో మనకి ఘర్షణెందుకు." సితారువాణ్ని చంపనిదే బయలుదేరడాని కిష్టపడని వేణు క్రిష్ణవేణిని మభ్యపెట్టేడు. ఆ మర్నాడే సితారువాడి బెడద తప్పిపోతున్నందుకు లోలోపల సంతసించినా సితారువాడివల్ల రోజుకురోజూ తానెంతో యిరకాటంలో పడిపోతున్న విషయాన్ని వేణు తెలుసుకొన్నాడంటే క్రిష్ణవేణికి ఆశ్చర్యంగానే ఉంది. అడిగి తెలుసుకొందామే అంటే అతను మరింత అనుమానపడతాడని వేణుని ఆ విషయమై అడగడానికి భయపడింది క్రిష్ణవేణి.

క్రిష్ణవేణి మామూలుకంటె కొంచెం ముందుగానే ఆవాళనిద్రపోయింది. చలిగా ఉంటే వంటినిండా దుప్పటి కప్పుకొని మరీ నిద్రపోయింది.

వేణుకిమాత్రం నిద్రరాలేదు. సితారువాడ్ని అంతమొందించే విధానాన్ని గూర్చి ఎడతెగని ఆలోచనలతో సతమతమవుతున్నాడు.

క్రిష్ణవేణికి బాగా నిద్రపట్టేసింది. అదే సమయమని వేణు పెట్టెలోంచి కొంత సామగ్రి తీసి స్త్రీ వేషం వేసుకొన్నాడు. వేషం అతివేగం పూర్తికానిచ్చేడు. అంతవరకూ పెట్టెలో ఒక మూల పడి ఉన్న బాకుతీసి మొలలో జాగ్రత్తచేసుకున్నాడు.

"చలిగా ఉన్నందువల్ల ఒకవేళ క్రిష్ణవేణికిగాని మెలకువ వస్తే తనకోసం వెదుకుతూంది, పిలుస్తూంది — ఇలాంటిది జరక్కుండా ఉండాలి" అని ఆలోచించి వేణు. క్రిష్ణవేణి వంటినిండా గాలి తగలకుండా దుప్పటి కప్పేసేడు. తనదుప్పటి కూడా క్రిష్ణవేణికి కప్పేసేడు.

తలకి పెట్టుకున్న విగ్గు సరిగ్గా కుదరలేదని దాన్ని బైటికి తీసి యిటూ అటూ వంచుతూ సరిచేస్తున్నాడు క్రిష్ణవేణి కెందుకో మెలకువ వచ్చింది. ఎదురుగుండా జరుగుతున్న దాన్ని చూసి ఆశ్చర్యపోయింది. వేణు అటువైపు తిరిగి ఉన్నాడు కాబట్టి క్రిష్ణవేణి నతడు చూడలేదు. ఈ వేళప్పుడితనీ వేషం ఎందుకు వేస్తున్నారు చెప్మా అనే ఆలోచిస్తూ కొంతసేపామె అలాగే ఉండిపోయింది.

బడిశాల దగ్గర్లోంచి ఎవరో వస్తున్న





అలికిడయింది. చీకట్లో మనిషిపోలిక తెలియలేదు. క్రిష్ణవేణికి. ఊర్లోకి ఏదో పనుండి వెళ్ళిన సితారువాడు కాబోలు వస్తున్నాడని అనుకుంది. ఆ వ్యక్తి కల్లంశాలకి అవతలి ప్రక్కగా వెళుతూంటే సితారువాడే అని గుర్తుపట్టగలిగింది. అయితే సితారువాడు తామున్న గదివైపే వస్తూండడాన్ని చూసి క్రిష్ణవేణి కేవలం చూడ్డానికి మాత్రమే వీలుండేటట్టుగా దుప్పటి ముసుగుని చక్కగా సర్దుకుంది. ఈలోగా ఆడవేషంలో ఉన్న వేణు కల్లంశాలకి అవతలి ప్రక్కనుంచి సితారువాడి గదివైపు వెళిపోతున్నాడు. వేణు వెళ్ళడాన్ని సితారువాడుచూసి క్రిష్ణవేణే తన గదికి వెళ్తూన్నదని తెలుసుకొన్నాడు.

"సరే. క్రిష్ణవేణి ఎలాగూ తనకి దక్కింది. తనతో ఉండడానికి యిష్టపడబట్టే యీ నాడు తనగదిలోకి వెళుతున్నాది. క్రిష్ణవేణిఏం(విటి నిర్ణయించుకుందో అడగడానికేగదా తానిప్పు డిక్కడికి వచ్చింది. ఇప్పుడిక ఆ అవసరం లేదు. అయితే...క్రిష్ణవేణి యిప్పు డిక్కడ లేకపోవడమే మంచిదయింది. వేణు జీవించి ఉంటే అనేక బెడద...

ఈ ఆలోచనతో సితారువాడు అక్కడ కొంతసేపు తర్జన భర్జనలుపడుతున్నాడు.

వేణు ఆ వేషంలో వెళ్తూ ఉంటే సితారువాడికి తగిన బుద్ధి చెప్పడానికే అని క్రిష్ణవేణి గ్రహించింది. ఏం ప్రమాదమొస్తుందో, ఎటుపోయి ఎటు వస్తుందో అని క్రిష్ణవేణికి బెంగగా ఉంది. వేణుని తీసుకొచ్చేయాలన్నా, అతన్ని వెంటాడే ఉండాలన్నా సితారువాడు యింకా తనగది దగ్గరే ఉన్నాడు. తానిప్పుడు ముసుగులోంచి బైటికి వస్తే సితారువాడు చూస్తాడు. 'క్రిష్ణవేణి యిక్కడే ఉందే! అయితే వేణే ఆడవేషంలో తనని మోసగించడానికి వెళ్ళాడా!' అని సితారువాడు సులువుగా తెలుసుకొంటాడు. అంచేత క్రిష్ణవేణి

ముసుగులోంచే అలా చూస్తూ ఉండిపోయింది. సితారువాడింకా అక్కడ్నుంచి కదల్లేదు.

క్రిష్ణవేణి అతని గదికి వెళ్ళడం చూసినప్పటికీ యీ సితారువాడింకా యిక్కడే ఎందుకున్నాడు చెప్మా అని క్రిష్ణవేణి ఆలోచించింది. తనకిప్పుడు చావు తప్పదని అనుకుంటూ గడగడ వణకసాగింది. భగవంతుడ్ని ప్రార్థించసాగింది.

* * *

నిద్రపోతున్న శాస్త్రీని వేణే అనుకొని సితారువాడు కత్తిపట్టుకొని చెయ్యి మీదికెత్తి బలంగా దించేసేడు ప్రక్కనుంచి ఎవరో "ఆఁ ఆఁ..." అని అంటూనే ఉన్నారు. కాని పని జరిగిపోయింది.

"ఆఁ ఆఁ...ఎంతపని చేసావురా దుర్మార్గుడా!..." వేణు మరి మాట్లాడలేకపోయేడు.

సితారువాడు ఎంతకీ రాకపోవడంతో యిక్కడేఁవిటి జరుగుతుందో చూద్దామని వేణు వచ్చేడు. సితారువాడు కత్తితో పొడవడాన్ని చూసేడు। కాని ఆఁ ఆఁ అంటూ వెళ్ళేలోగానే హత్య జరిగిపోయింది.

పొడిచేసేడే గాని తీరా ఆ పని జరిగాక సితారువాడు ఎవరో చూసేశారన్న భయంతో వణికిపోసాగేడు. కత్తి పట్టుకొని చెయ్యి మీదికెత్తి బలంగా చెయ్యి దించడం వరకే సితారువాడికి తెలుసును. అంతే. ఆ తర్వాత ఏం జరిగిందో, ఎవర్ని పొడిచేడో, ఆ శవం ఎలా ఉందో అనే విషయాన్ని ఆలోచించడానికి గాని, చూడ్డానికి గాని సితారువాడు భయపడిపోయేడు. తనకిక ఉరిశిక్ష తప్పదనే దృఢమైన నిశ్చయానికొచ్చిన సితారువాడి కళ్ళముందు పోలీసులు, బేడీలు, ఉరిత్రాడు తిరగసాగేయి. శవాన్ని చూడ్డానికి భయపడిపోయి గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

'నీకు మేమేం అపకారం చేసామని నా క్రిష్ణని పొట్టబెట్టుకున్నావ్...' అంటూ వేణు ఏడుస్తున్నాడు. సితారువాడు వెంటనే తలెత్తి చూసేడు. దిమ్మెరపోయేడు. విగ్గు, చీరతీసి పారేసేడు వేణు. సితారువాడికి క్రిష్ణవేణిని చంపినట్టుగా అర్థమయింది. కుప్పకూలిపోయేడు అక్కడే.

"ఎంత మోసం జరిగిపోయింది క్రిష్ణా! నిన్ను దక్కించుకోడం కోసమే మోసంతో వీడ్ని చంపాలనుకున్నాను. ఈ నీచుడుకూడా నా ఆటంకం తొలగించుకొని నిన్ను దక్కించుకోవాలని అనుకున్నాడు కాని నువ్వుమాత్రం మా యిద్దరికీ దొరక్కుండా పారిపోయావా క్రిష్ణా. నా వేషమే మనందర్ని యింత మోసం చేసింది" వేణు ఏడుస్తున్నాడు.

'ఇంక నా బతుకెందుకు?' అని సితారువాడు తనని తాను పొడుచుకుంటానని సిద్ధపడ్డాడు.

"ఆగు." అంటూ వేణు అతన్ని ఆపేడు.

"ఒక హత్య కళ్ళారా చూసేను. ఫలితమింకా కళ్ళముందే ఉంది. ఈ ఘోరాన్ని కూడా చూడమంటావా! నువ్వు చస్తేమాత్రం నా క్రిష్ణ బ్రతికి వస్తుందా। నీచుడా, నాకు కనిపించకుండా ఇక్కడ్నుంచి పో." అంటూ గొల్లున ఏడుస్తూన్న వేణు క్రిష్ణవేణి మీద పడ్డాడు.

కాని...

క్రిందపడ్డ రబ్బరు బంతిలాగ త్రుళ్ళిపడుతూ లేచాడు. క్రిష్ణా అంటూ యిటూ అటూ పిచ్చి పిచ్చిగా చూసేడు. దుప్పటి తొలగించేడు. వేణుతోబాటు సితారువాడు కూడా నిశ్చేష్టుడయ్యేడు.

"స్త్రీ వ్యామోహంలో పడి అంధులైపోయిన మీరిద్దరూ ఎంత ఘోరానికి తలపడ్డారో చూడండి." అంటూ క్రిష్ణవేణి గడ్డివాము లోంచి బయటికి వచ్చింది. వాళ్ళ ఆశ్చర్యం అవధులు దాటింది.

"స్త్రీ వేషం వేసిన వేణు అటు వెళ్తూండగా చూసికూడా సితారువాడు యిక్కడ్నుంచి కదల్లేదు. కొంత ఆలస్యం చేసేడు. క్రిష్ణవేణే తన గదికి వెళ్ళిందని తెలిసికూడా సితారువాడెందుకు ఇక్కడే నసుగుతున్నాడా అని నాకు అనుమానంతో బాటు భయం కూడా కలిగింది అంతలోకే అదృష్టవశాత్తు బడిశాలకి దగ్గరగా ఏదో అలికిడి అయితే ఎవరైనా వస్తున్నారేఁవిటి చెప్మా అనే అనుమానంతో కాబోలు కొండన్న అటు వెళ్ళేడు. అదే సమయమని వెంటనే లేచి చాప గబగబా చుట్టేసి దానిమీద దుప్పట్లు కప్పేసేను. ఏఁవిటి జరుగుతుందో చూద్దామని గడ్డివాము చాటుగా ఎవరికీ కనిపించకుండా నిలబడ్డాను. ఆ సమయంలో సితారువాడు అలా బడిశాల దగ్గరికి వెళ్ళి ఉండకపోతే ఏఁవిటి జరిగేదో మనందరికీ తెలిసిందే." క్రిష్ణవేణి తానెలా అపాయంనుంచి తప్పించుకున్నదీ తెలియజేసింది.

సితారువాడు అక్కడ్నుంచి వెళ్ళిపోయేడు,

"ఏం క్రిష్ణ బావా! అలా నిలబడిపోయావేఁవిటి?" నాటకంలో డైలాగులాగ చెప్పి క్రిష్ణవేణిని దగ్గరికి తీసుకున్నాడు వేణు.

"అమ్మయ్య సితారువాడి పీడ వదిలిపోయింది." అని భగవంతుడికి మనసులోనే మొక్కిన క్రిష్ణవేణి—"మీకింకా నీరసం తగ్గలేదండీ" అంటూ ప్రక్కకి తప్పుకోడానికి ప్రయత్నించింది.

తెల్లవారింది. అంతకిముందే సితారువాడు జండా ఎత్తేసేడు.

తమ జీవితానికి గమ్యమేది-అని క్రిష్ణవేణీ వేణూ వెతక నారంభించేరు. సంసార సాగరంలో యిలాంటి కెరటాలు ఎన్నింటికో మునిగి తేలాలో-అని క్రిష్ణవేణిభయకంపిత అయింది